Registered No. HSE/49. [Price : Rs.2-00 Paise

ఆంధ్రప్రదేశ్ రాజపత్రము

# THE ANDHRA PRADESH GAZETTE

## PART IV-A EXTRAORDINARY

## PUBLISHED BY AUTHORITY

**No. 38] AMARAVATI, MONDAY, 25th SEPTEMBER, 2023.**

## ANDHRA PRADESH BILLS

## ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

The following Bill was introduced in the Andhra Pradesh Legislative Assembly on 25th September, 2023.

## L. A. Bill No. 38 of 2023

**A BILL FURTHER TO AMEND THE ANDHRA PRADESH ASSIGNED LANDS (PROHIBITION OF TRANSFERS) ACT 1977.**

Be it enacted by the legislature of the State of Andhra Pradesh in the Seventy - fourth Year of Republic of India as follows,-

1. (1) This Act may be called the Andhra Pradesh Assigned Lands (Prohibition of Transfers) (Amendment) Act, 2023. Short Title, extent and commencement.

(2) It extends to the whole of the State of Andhra Pradesh.

(3) Sections 2 and 3 shall be deemed to have come into force with effect on and from the 31st July,2023 and Section 4 shall be deemed to have come into force with effect on and from 21st January, 1977.

2. In the Andhra Pradesh Assigned Lands (Prohibition of Transfers) Act, 1977, (hereinafter referred to as the principal Act), in Section 2, in clause (1) after the words, 'subject to the condition of non-alienation', Amendment of Section 2. Act 9 of 1977.

the words, ***'within a period of twenty (20) years from the date of assignment in the case of lands assigned for agricultural purpose, and within a period of ten (10) years from the date of assignment in case of house sites,'*** shall be inserted;

Amendment of Section 3.

3. In the Principal Act, in Section 3, for sub-section (2), the following sub-section shall be substituted, namely:-

"(2) (i) No landless poor person or his / her legal heir, shall transfer any land assigned for agricultural purpose, and no person shall acquire any such assigned land, either by purchase, gift, lease (except in the case of Lease to the Andhra Pradesh Green Energy Corporation Ltd., for use as deemed fit and including for usage of non-agriculture purpose)", mortgage, exchange or otherwise, within a period of twenty (20) years from the date of assignment.

(ii) After expiry of the above period of twenty years, such assigned land may be alienated by the assignee or his/ her legal heirs as per the procedure prescribed, without further reference to the government.

(iii) where any land adjoining such assigned land is earmarked for any use other than agriculture use in the master plan of the area, the assignee or his/her legal heirs shall be paid current basic value of said adjoining non agricultural land by the purchaser of the such assigned land.".

Amendment Section 4.

4. In the Principal Act, in Section 4, in sub-section (1), after clause (c), the following clause shall be inserted, namely: -

"(d) Not withstanding anything contained in any other law for the time being in force, where an assigned land is resumed in public interest for a public purpose, the assignee shall be entitled to payment of compensation equivalent to the market value of the land on par with land owner, but shall not claim for payment of compensation amount as per the negotiated award with the land owner or amount awarded by the reference or appellate courts.".

5. (1) The Andhra Pradesh Assigned Lands (Prohibition of Transfers) (Amendment) Ordinance, 2023 is hereby repealed. Repeal and savings.

(2) Notwithstanding such repeal, anything done or any action taken under the said Ordinance shall be deemed to have been done or taken under this Act. Ordinance No.9 of 2023.

## STATEMENT OF OBJECTS AND REASONS

The Andhra Pradesh Assigned Lands (Prohibition of Transfers) Act, 1977 is a protective legislation and it prohibits the transfer of lands assigned to landless poor persons for the purpose of cultivation and provides for restoration of such transferred lands to the original assignee and also for punishment to the persons acquiring such lands;

The condition of non-alienability of assigned lands impacted the poorest of the poor by preventing them from making use of the same for emergent family needs;

The proposals were received for granting transfer rights to the assignees of their assigned lands after elapse of certain period from the date of assignment;

The Government constituted a committee under the Chairmanship of the Hon'ble Minister for Revenue, Registration & Stamps, vide G.O.Rt.No.822, Revenue (Lands.I) Dept, dt.30.09.2022 to examine the issue of right to sell the assigned lands for the welfare and financial ease of the assignees;

The committee after examining the relevant revenue laws inforce in the neighbouring states of Tamilnadu, Karnataka and Kerala and the realistic ground situation in the state, inter alia, recommended that the original assignee or his/her legal heir may be permitted to alienate the assigned land after a period of twenty years from the date of assignment as per the procedure prescribed and without reference to the Government and incase, the adjoining land is earmarked for any use other than agricultural use in master plan, the assignee shall be paid on par with the current basic value of the land by the purchaser of such assigned land;

Besides above, the larger bench of the High Court of Andhra Pradesh in Land Acquisition Officer Cum Revenue Divisional Officer, Chevella Division Vs Mekala Pandu (AIR 2004 AP 250) held that the assignees of the Government lands are entitled to payment of compensation equivalent to the full market value of the land and other benefits on par with full owners of the land even in cases where the assigned lands are taken possession of by the State in accordance with the terms of grant or patta, though such resumption is for a public purpose. The High Court further held that even in cases where the State does not invoke the covenant of the grant or patta to resume the land for such

public purpose and resorts to acquisition of the land under the provisions of the Land Acquisition Act, 1894, the assignees shall be entitled to compensation as owners of the land and for all other consequential benefits under the provisions of the Land Acquisition Act, 1894. No condition incorporated in patta/deed of assignment shall operate as a clog putting any restriction on the right of the assignee to claim full compensation as owner of the land;

An appeal filed against the above Judgment was dismissed by the Supreme Court in its Order in A.P. Industrial Infrastructure---------------- Vs Ramesh Singh (CA No.7904-7912/2012, Dated 04-08-2014);

As per the above Judgments, the assignees are entitled to payment of market value of the land only on par with land owners and they cannot claim enhanced compensation awarded by the reference court or Appellate Court. The assignees are also not entitled to claim compensation on par with land owners where negotiated awards were passed for acquired lands due to exigency of the requirement of the land and also public interest involved in securing completion of the project;

The assignees of the lands acquired for the projects long back are claiming compensation on par with the land owners who had agreed to part compensation awarded by the courts to which they are not entitled to;The Government has accepted the above recommendations of the committee and decided to amend the above Act suitably.

As the Legislature was not then in session, having been prorogued, and it has been decided to give effect to the above decision immediately, the Andhra Pradesh Assigned Lands (Prohibition of Transfers) (Amendment) Ordinance, 2023 (A.P. Ordinance No. 9 of 2023) was promulgated by the Governor on the 27th July, 2023.

The Bill seeks to replace the said Ordinance and to give effect to the above decision.

**DHARMANA PRASADA RAO,**
*Minister for Revenue,*
*Registration & Stamps.*

## MEMORANDUM REGARDING DELEGATED LEGISLATION

Clause (3) of the Bill authorizes the Government to issue notification in respect of the matters specified therein and generally to carry out the purposes of the Act.

As such the notification issued, which is intended to cover matters mostly of procedural in nature is to be laid on the table of the both Houses of the State Legislature and will be subject to any modifications made by the Legislature.

The above provisions of the Bill regarding delegated legislation are thus of normal type and mainly intended to cover matters of procedure.

**DHARMANA PRASADA RAO**,

*Minister for Revenue,*

*Registration & Stamps.*

**MEMORANDUM UNDER RULE 95 OF THE RULES OF PROCEDURE AND CONDUCT OF BUSINESS IN THE ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY.**

The Andhra Pradesh Assigned Lands (Prohibition of Transfers) (Amendment) Bill, 2023, after it is passed by the Legislature of the State may be submitted to the Governor for his assent under article 200 of the Constitution of India.

**DHARMANA PRASADA RAO,**
*Minister for Revenue,*
*Registration & Stamps.*

**Dr. P.P.K. RAMACHARYULU,**
Secretary General to State Legislature.

**ఆంధ్రప్రదేశ్ బిల్లులు**

**ఆంధ్రప్రదేశ్ శాసనసభ**

**ఈ క్రింది బిల్లు ఆంధ్రప్రదేశ్ శాసనసభలో 2023, సెప్టెంబరు నెల, 25వ తేదీన ప్రవేశపెట్టబడినది.**

# 2023లోని 38వ శాసనసభ బిల్లు

**ఆంధ్రప్రదేశ్ అసైన్ చేయబడిన భూముల (అంతరణల నిషేధ) చట్టము, 1977ను ఇంకనూ సవరించుటకైన బిల్లు.**

భారత ప్రజారాజ్యపు డెబ్బై నాలుగవ సంవత్సరములో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనమండలి ఈ క్రింది విధముగా శాసనము చేసినది.

సంగ్రహనామము, విస్తరణ మరియు ప్రారంభము.

1. (1) ఈ చట్టమును ఆంధ్రప్రదేశ్ అసైన్ చేయబడిన భూముల (అంతరణల నిషేధ) (సవరణ) చట్టము, 2023 అని పేర్కొనవచ్చును.

(2) ఇది ఆంధ్రప్రదేశ్ రాష్ట్రమంతటికి విస్తరించును.

(3) 2 మరియు 3 పరిచ్ఛేదములు 31 జూలై, 2023న మరియు అప్పటి నుండి అమలులోనికి వచ్చినట్లు భావించబడవలెను మరియు 4వ పరిచ్ఛేదము 21 జనవరి, 1977న మరియు అప్పటి నుండి అమలులోనికి వచ్చినట్లు భావించబడవలెను.

2వ పరిచ్ఛేదమునకు సవరణ. 1977లోని 9వ చట్టము.

2. ఆంధ్రప్రదేశ్ అసైన్ చేయబడిన భూముల (అంతరణల నిషేధ) చట్టము, 1977 (ఇందు ఇక మీదట ప్రధాన చట్టమని పేర్కొనబడు)లోని 2వ పరిచ్ఛేదపు ఖండము (1)లో 'అన్యాక్రాంత రహిత పరిస్థితికి లోబడి' అను పదముల తరువాత 'వ్యవసాయం నిమిత్తము అసైను చేసిన భూముల విషయములో అసైనుమెంటు తేదీ నుండి ఇరవై (20) సంవత్సరముల కాలావధి లోపల మరియు ఇళ్ళ స్థలముల విషయములో అసైనుమెంటు తేదీ నుండి పది (10) సంవత్సరముల కాలావధి లోపల' అను పదములను చొప్పించవలెను.

3వ పరిచ్ఛేదమునకు సవరణ.

3. ప్రధాన చట్టములోని 3వ పరిచ్ఛేదములో ఉప-పరిచ్ఛేదము (2)కు బదులుగా ఈ క్రింది ఉప-పరిచ్ఛేదమును ఉంచవలెను, అదేదనగా:-

"(2)(i) భూమిలేని ఏ పేద వ్యక్తి లేదా అతని/ఆమె చట్టబద్ధ వారసులు, వ్యవసాయం నిమిత్తము అసైను చేయబడిన ఏదేని భూమిని బదిలీ చేయరాదు మరియు ఏ వ్యక్తి, కొనుగోలు, బహుమానం, లీజు (సముచితమని భావించినట్టి వినియోగము కొరకు మరియు వ్యవసాయేతర ప్రయోజనము నిమిత్తము వినియోగము కొరకుతో సహా ఆంధ్రప్రదేశ్ హరిత విద్యుత్ కార్పొరేషను లిమిటెడ్‌కు లీజు విషయంలో తప్ప) తనఖా, మారకం ద్వారా గాని లేదా ఇతర విధముగా గాని, అసైన్‌మెంటు తేదీ నుండి ఇరవై (20) సంవత్సరముల కాలావధిలోగా అట్టి అసైన్ భూమిని పొందరాదు.

(ii) పై ఇరవై సంవత్సరముల కాలావధి ముగిసిన తరువాత, విహిత కార్యవిధానము ప్రకారము ప్రభుత్వమును తదుపరి సంప్రదించకుండా అసైనీ లేదా అతని/ఆమె చట్టబద్ధ వారసులు అట్టి అసైన్ భూమిని అన్యాక్రాంతం చేయవచ్చును.

(iii) బృహత్ ప్రణాళికలోని ప్రాంతంలో వ్యవసాయ వినియోగమునకు కాకుండా ఏదేని ఇతర వినియోగమునకు అట్టి అసైన్ భూమికి ఆనుకొని ఉన్న ఏదేని భూమిని కేటాయించినపుడు, అట్టి అసైన్ భూమి కొనుగోలుదారు, సదరు ఆనుకొనియున్న వ్యవసాయేతర భూమి ప్రస్తుత అసలు విలువను అసైనీకి లేదా అతని/ఆమె చట్టబద్ధ వారసులకు చెల్లించవలెను.".

4వ పరిచ్ఛేదమునకు సవరణ.

4. ప్రధాన చట్టపు, 4వ పరిచ్ఛేదములోని ఉప-పరిచ్ఛేదము (1)లో ఖండము (సి) తరువాత ఈ క్రింది ఖండమును చొప్పించవలెను, అదేదనగా:-

"(డి) తత్సమయమున అమలునందున్న ఏదేని ఇతర శాసనములో ఏమి ఉన్నప్పటికినీ, అసైన్ చేయబడిన భూమిని ప్రజాహితం దృష్ట్యా పౌర ప్రయోజనం కోసం సంగ్రహించినప్పుడు, భూ యజమానితో సమానంగా, భూమి యొక్క మార్కెట్ ధరకు సమానంగా నష్టపరిహారమును పొందడానికి అసైనీ హక్కు కలిగి ఉండును. అయితే, భూ యజమానితో సంప్రదింపు జరిపి నిర్ణయించిన మొత్తాన్నిగాని లేదా రిఫరెన్స్ లేదా అపిలేటు న్యాయస్థానములు నిర్ణయించిన మొత్తాన్నిగాని నష్టపరిహారముగా చెల్లించాలని క్లెయిమ్ చేయరాదు.".

రద్దు మరియు మినహాయింపులు. 2023లోని 9వ అధ్యాదేశము.

5. (1) ఆంధ్రప్రదేశ్ అసైన్ చేయబడిన భూముల (అంతరణల నిషేధ) (సవరణ) అధ్యాదేశము, 2023 ఇందుమూలముగా రద్దు చేయబడినది.

(2) అట్టి రద్దుతో సంబంధం లేకుండా, సదరు అధ్యాదేశము క్రింద చేసిన ఏదేని లేదా తీసుకున్న ఏదేని చర్య ఈ చట్టం క్రింద చేసిన లేదా తీసుకున్నదిగా భావించబడవలెను.

## ఉద్దేశాలు – కారణాలు

ఆంధ్రప్రదేశ్ అసైన్ చేయబడిన భూముల (అంతరణల నిషేధ) చట్టము, 1977, సంరక్షక శాసనము అయినందునను మరియు వ్యవసాయం చేసుకొను నిమిత్తం భూమిలేని పేదలకు కేటాయించిన భూములను బదిలీచేయుటను అది నిషేధిస్తున్నందునను మరియు అట్టి బదిలీ చేయబడిన భూములను అసలు అసైనీకి తిరిగి ఇచ్చుటకు మరియు అట్టి భూములను పొందు వ్యక్తులను శిక్షించుట కొరకు అది నిబంధిస్తున్నది.

అసైన్ భూములను అన్యాక్రాంతం చేయదగని పరిస్థితి, అత్యంత పేదవారు తమ కుటుంబ అత్యవసరముల కొరకు వాటిని ఉపయోగించుకొనుట నుండి వారిని నిరోధించుట ద్వారా వారిని ప్రభావితం చేస్తున్నది.

అసైన్‌మెంటు తేదీ నుండి కొంతకాలం గడచిన తరువాత, అసైన్ భూముల బదిలీ హక్కులను అసైనీలకు గ్రాంటు చేయుట కొరకు ప్రతిపాదనలు అందినవి.

ప్రభుత్వము, అసైనీల సంక్షేమం మరియు ఆర్థిక సౌలభ్యం కొరకు అసైన్ భూములను విక్రయించుటకై హక్కును కల్పించే విషయాన్ని పరిశీలించడానికిగాను 30-09-2022వ తేదీగల రెవెన్యూ (భూములు-I) శాఖ, జి.ఓ.ఆర్‌టి.నెం.822 ద్వారా రెవెన్యూ, రిజిస్ట్రేషను మరియు స్టాంపుల శాఖ మంత్రి అధ్యక్షతన ఒక కమిటీని ఏర్పాటు చేసినది.

కమిటీ, పొరుగు రాష్ట్రములయిన తమిళనాడు, కర్ణాటక మరియు కేరళలో అమలులో ఉన్న సంబంధిత రెవెన్యూ శాసనములను మరియు రాష్ట్రములోని వాస్తవ భూమి పరిస్థితిని పరిశీలించిన తరువాత, విహిత కార్యవిధానము ప్రకారము మరియు ప్రభుత్వమును సంప్రదించకుండా, అసైన్‌మెంటు తేదీ నుండి ఇరవై సంవత్సరముల కాలావధి తరువాత అసైన్ భూమిని అన్యాక్రాంతము చేయుటకు అసలు అసైనీ లేదా అతని/ఆమె చట్టబద్ధ వారసుని అనుమతించవచ్చునని మరియు బృహత్ ప్రణాళికలో వ్యవసాయ వినియోగమునకు కాకుండా మరేదేని వినియోగమునకై, ఆనుకొని ఉన్న భూమి ప్రత్యేకముగా కేటాయించబడిన సందర్భములో, అట్టి అసైన్ భూమి కొనుగోలుదారు భూమి ప్రస్తుత అసలు విలువకు సమానముగా అసైనీకి చెల్లించవలెనని సిఫారసు చేసినది.

పైన తెలిపినవే కాకుండా, ప్రభుత్వ భూముల అసైనీలు భూమి యొక్క పూర్తి మార్కెట్ ధరకు సమానంగా నష్టపరిహారమును పొందడానికి మరియు గ్రాంట్ లేదా పట్టా నిబంధనలను పురస్కరించుకొని రాష్ట్రం స్వాధీనంలోకి తీసుకున్న అసైన్ చేయబడిన భూములకు సంబంధించిన విషయములోనూ, వీటిని ప్రజా ప్రయోజనార్థం సంగ్రహించినప్పటికీ, అసలైన భూ యజమానులతో సమానంగా ఇతర ప్రయోజనాలకు హక్కు కలిగి ఉంటారని భూ సేకరణ అధికారి కమ్ రెవెన్యూ డివిజనల్ అధికారి చేవెళ్ళ డివిజన్ వర్సెస్ మేకల పాండు (ఎఐఆర్ 2004 ఏపి 250) కేసులో ఆంధ్రప్రదేశ్ ఉన్నత న్యాయస్థానపు విస్తృత ధర్మాసనం తీర్పు వెలువరించింది. ప్రజా ప్రయోజనార్థం గ్రాంట్ లేదా పట్టా భూమిని సంగ్రహించడానికి రాష్ట్రం నుండి లిఖితపూర్వకమైన విజ్ఞాపన లేని సందర్భములోను మరియు భూసేకరణ చట్టము, 1894లోని నిబంధనల క్రింద భూ సేకరణ చేసినప్పుడు, అసైనీలు భూ యజమానులుగా నష్టపరిహారము మరియు భూ సేకరణ చట్టము,

1894లోని నిబంధనల క్రింద తదనంతర అన్ని ఇతర ప్రయోజనాలకు హక్కును కలిగి ఉంటారు అని కూడా ఉన్నత న్యాయస్థానము తీర్పు ఇచ్చినది. భూమి యొక్క యజమానిగా పూర్తి నష్టపరిహారమును క్లెయిమ్ చేయుటకు అసైనీ హక్కుపై ఏవిధమైన ఆంక్షను విధించే అవరోధంగా పట్టా/అప్పగింత దస్తావేజులో షరతును చేర్చరాదు.

పై తీర్పుపై దాఖలు చేయబడిన అపీలును ఏపి పారిశ్రామిక మౌలిక సౌకర్యాలు ..... వర్సెస్ రమేష్ సింగ్(సివిఎం. 7904-7912/2012, తేదీ :04-08-2014) కేసులో సర్వోన్నత న్యాయస్థానము తన ఉత్తరువు ద్వారా రద్దు చేసింది.

పైన తెలిపిన తీర్పుల ప్రకారము, అసైనీలు భూ యజమానులతో సమానంగా భూమి యొక్క మార్కెట్ ధరను మాత్రమే పొందదానికి హక్కు కలిగి ఉంటారు మరియు రిఫరెన్స్ కోర్టు లేదా అపిలేటు కోర్టు నిర్ణయించి, హెచ్చింపు చేసిన నష్టపరిహారమును వారు క్లెయిమ్ చేయరాదు. భూమి ఆపేక్షిత ఆవశ్యకత కారణంగా సేకరించిన భూములకు ఆమోదించిన సంప్రదింపు నిర్ణయాలు మరియు ప్రాజెక్టు పూర్తి చేయడంలో ప్రజా ప్రయోజన ప్రమేయమున్నప్పుడు కూడా భూ యజమానులతో సమానంగా అసైనీలు నష్టపరిహారము క్లెయిమ్ చేయుటకు హక్కు కలిగి ఉండరు.

చాలాకాలం క్రితం ప్రాజెక్టుల కోసం సేకరించిన భూముల యొక్క అసైనీలు, కోర్టు నిర్ణయించిన పాక్షిక నష్టపరిహారానికి అంగీకరించి భూ యజమానులతో సమానంగా వారికి హక్కులేని నష్టపరిహారాన్ని క్లెయిమ్ చేయుచున్నారు; ప్రభుత్వము కమిటీ యొక్క పై సిఫారసులకు అంగీకరించి, పై చట్టాన్ని తగురీతిగా సవరించాలని నిర్ణయించింది.

రాష్ట్ర శాసనమండలి ప్రోరోగ్ చేయబడి సమావేశములో లేనందున మరియు పై నిర్ణయాన్ని వెంటనే అమలు చేయవలెనని నిర్ణయించినందున గవర్నరు ఆంధ్రప్రదేశ్ అసైన్ చేయబడిన భూముల (అంతరణల నిషేధ) (సవరణ) అధ్యాదేశము, 2023 (2023లోని 9వ ఆంధ్రప్రదేశ్ అధ్యాదేశము)ను 27 జులై, 2023వ తేదీన జారీచేశారు.

పై నిర్ణయమును అమలుపరచుటకు సదరు అధ్యాదేశము స్థానే ఈ బిల్లు ప్రవేశపెట్టుటకు ఉద్దేశించినది.

ధర్మాన ప్రసాదరావు,<br>
రెవెన్యూ, రిజిస్ట్రేషన్లు మరియు<br>
స్టాంపుల శాఖ మంత్రి.

## ప్రదత్త శాసన నిర్మాణమును గురించిన వివరణ

బిల్లులోని ఖండము (3)లో నిర్దిష్టపరచబడిన విషయాలకు సంబంధించి అధిసూచన జారీచేయుటకు సాధారణముగా చట్టపు ప్రయోజనములను నెరవేర్చుటకు ప్రభుత్వమునకు ప్రాధికారమునిస్తున్నది.

ఆ విధంగా జారీచేయబడినట్టి అధిసూచన చాలావరకు ప్రక్రియాపరమైన విషయాలకు ఉద్దేశించినది. వాటిని రాష్ట్ర శాసనమండలి ఉభయ సదనముల సమక్షమున ఉంచవలెను మరియు అది శాసనమండలి చేయు ఏవేని మార్పులకులోనై ఉండును.

కనుక, ప్రదత్త శాసన నిర్మాణమును గురించిన బిల్లులోని పై నిబంధనలు సాధారణమైనవి మరియు ప్రధానంగా ప్రక్రియాపరమైన విషయముల కొరకు ఉద్దేశించబడినవి.

ధర్మాన ప్రసాదరావు,
రెవెన్యూ, రిజిస్ట్రేషన్లు మరియు
స్టాంపుల శాఖ మంత్రి.

<u>ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాప ప్రక్రియ మరియు నిర్వహణ నియమావళిలోని 95వ నియమము క్రింద వివరణ.</u>

ఆంధ్రప్రదేశ్ అసైన్ చేయబడిన భూముల (అంతరణల నిషేధ) (సవరణ) బిల్లు, 2023ను రాష్ట్ర శాసనమండలి ఆమోదించిన పిమ్మట భారత సంవిధానములోని 200వ అనుచ్ఛేదము క్రింద అనుమతి నిమిత్తము గవర్నరుకు సమర్పించవలెను.

ధర్మాన ప్రసాదరావు,
రెవెన్యూ, రిజిస్ట్రేషన్లు మరియు
స్టాంపుల శాఖ మంత్రి.

డా. పి.పి.కె. రామాచార్యులు,
ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర శాసన మండలి.

Printed by the Commissioner of Printing at A.P. Legislative Assembly Printing Press, Amaravati